## ఆశీర్వదించి గెలిపిస్తే..

# మరింత అభివృద్ధి చేస్తా



షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మల్లూర్ గ్రామస్తులు

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇతర జిల్లాల వారు
- నా ప్రాణం పోతే కట్టె కాలేది ఈ గడ్డ మీదే
- నిజాంసాగర్ మండలంలో ఎమ్మెల్యే షిండే ప్రచారం
- గ్రామగ్రామాన బోనాలు, హారతులతో ఘన స్వాగతం



దుకాణంలో చాక్లెట్ కొంటున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, నవంబర్ 21: తనను మరోమారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని జుక్కల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజుతో కలిసి నిజాంసాగర్ మండలంలోని మల్లూర్, వొడ్డేపల్లి, మాగి, నిజాంసాగర్, సుల్తాన్‌నగర్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఆయన మంగళ హారతులు పట్టారు. గ్రామస్తులు కోలాటాలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మల్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాగి గ్రామ మహిళలు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అక్కడి నుంచి నిజాంసాగర్ మండల కేంద్రానికి చేరుకొని ఆయనతో పాటు జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ ప్రచారం నిర్వహించారు.

***నేను చనిపోతే కాలేది ఇక్కడే..***

జుక్కల్ నియోజకవర్గ బిడ్డనని, ఇదే ప్రాంతానికి చెందిన వాడినని, తాను చనిపోతే కట్టె కాలేది ఈ గడ్డ మీదేనని ఎమ్మెల్యే షిండే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకల్ అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు కాకుండా కాంగ్రెస్, బీజేపీ నాయకులు వేరే జిల్లాల వారికి టికెట్ ఇచ్చారన్నారు. తాను ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఎంపీ బీబీపాటిల్, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నర్సింహారెడ్డి, కళ్యాణీ విఠల్‌రెడ్డి, నాయకులు జయంత్‌రెడ్డి, మౌలానా, సర్దార్, ఖాసీం సాబ్, బాబూసేట్, గోరెమియా, రేఖారాము, నారాగౌడ్. మీరన్, అంజయ్య, సాయిలు, రాజం సాయిలు, మహేందర్‌కుమార్, సందీప్‌కుమార్, రాజు, లింగాగౌడ్, విజయ్, ఏజాస్, నజీర్, హైమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



షిండేకు స్వాగతం పలుకుతున్న మల్లూర్ గ్రామస్తులు



కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే షిండే, జడ్పీ మాజీ చైర్మన్ రాజు



నిజాంసాగర్‌లో మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

# జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

**మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న శ్రేణులు**



పిట్లంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మద్నూర్‌లో..



డోంగ్లీ మండలంలో

పిట్లం/ మద్నూర్/ డోంగ్లీ, నవంబర్ 21: బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్ షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

పిట్లం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, నాయకుడు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నారం వెంకట్‌రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్రహీం, కో–ఆప్షన్ సభ్యుడు రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. మరోసారి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేసి హన్మంత్‌షిండేను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మద్నూర్ సర్పంచ్ దరాస్ సురేశ్, సొసైటీ మాజీ చైర్మన్ పాకల విజయ్, నాయకులు విఠల్, కుషాల్, వట్నాల రమేశ్, రాజు, నాగేశ్, సాయి, సుధీర్, హన్మాండ్లు, రవి, రాజు, సుభాష్, జ్ఞానేశ్వర్, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

రైతుల మేలు కోరేది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని రైతు బంధు సమితి డోంగ్లీ మండల కన్వీనర్ దిగంబర్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి హన్మంత్‌షిండేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ నీలకంఠరావు పటేల్, అజర్ పటేల్, మాన్కరే సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రభాత్ భేరి

**ఆలయాల్లో పూజలు**



ప్రభాత్‌భేరిలో పాల్గొన్న భక్తులు

మద్నూర్, నవంబర్ 21: కార్తీకమాసం సందర్భంగా మండలకేంద్రంలో ప్రభాత్‌భేరి కార్యక్రమం వైభవంగా కొనసాగుతున్నది. నెల రోజులపాటు తెల్లవారుజామున నాలుగు గంటలకు మండలకేంద్రంలోని అన్ని ఆలయాలకు వెళ్లి భక్తులు స్వాములను దర్శించుకుంటారు. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని సలాబత్‌పూర్ ఆలయానికి సూమారు వంద మంది భక్తులు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. భజనలు చేస్తూ, భక్తి గీతాలను ఆలపిస్తూ పాదయాత్ర కొనసాగింది. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో సలాబత్‌పూర్ ఆలయానికి వెళ్తామని సంగయ్యప్ప, శంకరప్ప స్వామి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.